# భారీ మెజార్టే లక్ష్యంగా పనిచేయాలి

**మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డి**



కార్యకర్తలతో కలిసి నినాదాలు చేస్తున్న ఎన్నికల మున్సిపల్ ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి

గజ్వేల్ అర్బన్, నవంబర్ 3 : కేసీఆర్‌కు భారీ మెజార్టే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని లక్ష్మన్ గార్డెన్స్‌లో 6వ వార్డు కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రచార నిర్వహణ, ప్రస్తుత పరిస్థితుల గురించి తమ అభిప్రాయాలు వెల్లడించారు. అనంతరం రాజమౌళి, సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశానికి ఆదర్శంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దారన్నారు. అడగకుండానే అన్ని ఇచ్చిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలన్నారు. 6వ వార్డు నాయకులు, కార్యకర్తల సమన్వయం చాలా బాగుందని, ఇంటింటికీ తిరిగి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను వివరించాలన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన విషయాన్ని చెప్పడంతోపాటు మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కేసీఆర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తే గజ్వేల్‌ను ఇంతకు మూడు రెట్లు అభివృద్ధి చేస్తారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు బబ్బూరి రజిత, గోపాల్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు జోడు ప్రకాశ్‌ముదిరాజ్, నాయకులు నర్సింగరావు, ఆర్‌కే శ్రీనివాస్, నంగునూరి సత్యనారాయణ, మతిన్, బీరయ్య యాదగిరి, రజియా, సత్యలక్ష్మి, వెంకట్, హసన్, లతీఫ్ పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన కొల్గూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు

## మంత్రిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, నవంబర్ 3 : మండల పరిధిలోని కొల్గూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంత్రి తన్నీరు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు అందించిన విధంగా ఈసారి ఎన్నికల్లో గ్రామం నుంచి అత్యధిక మెజార్టీని కట్టబెట్టాలన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని, కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, అనిల్, గణేశ్ పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేదిలేదు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్, నవంబర్ 3 : బీఆర్ఎస్ ప్రచారాన్ని మర్కూక్‌లో అడ్డుకున్నారని సోషల్ మీడియాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేదిలేదని సర్పంచ్ భాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం మర్కూక్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డుకున్నట్లు సోషల్ మీడియాల్లో వార్తలు రావడం బాధాకరమన్నారు. 2018 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన వీడియోను గురువారం మర్కూక్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని అడ్డుకున్నట్లు సోషల్ మీడియాల్లో కథనాలు రావడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి తప్పుడు కథనాలు పునరావృత్తం అయితే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మర్కూక్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌చారి, రాజు, బాబు, స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 3 : కుకునూరుపల్లి మండలం లకుడారంలో సర్పంచ్ కందూరి కనకవ్వాఐలయ్య సహకారంతో మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో బీపీ, షుగర్, పరీక్షలతోపాటు కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, థైరాయిడ్ సంబంధించిన వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కుషాల్‌రెడ్డి, సంతోష్, నిషాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా పోటీలకు మర్పడగ విద్యార్థులు ఎంపిక

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 3 : కొండపాక మండలం మర్పడగ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బైరయ్య తెలిపారు. శుక్రవారం మర్పడగ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు వెన్నెల, దీపక్, భార్గవి, శ్రీవల్లిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన 67వ రాష్ట స్థాయి యోగా పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారని తెలిపారు. అండర్–17 విభాగంలో వెన్నెల, దీపక్, అండర్–14 విభాగంలో భార్గవి, శ్రీవల్లి ప్రతిభ కనబర్చి జాతీయ యోగా పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 3 : కుకునూరుపల్లిని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ కోరారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం బాబ్బాయిపల్లి, రామునిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ బీజేపీ, అవీనితి కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. తెలంగాణ రైతులు పండించిన పంటను కేంద్రం కొనుగోలు చేయమంటే కొర్రీలు పెడుతున్నప్పటికీ రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గింజను కొనుగోలు చేస్తూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. ప్రతిఒక్కరూ సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణారవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు కోల శ్రీనివాస్, తాడెం దశరథం, కిరణ్‌కుమార్‌చారి, మహిపాల్, కనకయ్య, పావని, కనకరాజు, ఎంపీటీసీలు హరితాసంతోష్‌రెడ్డి, భూములుగౌడ్, రమేశ్‌రెడ్డి, భద్రప్ప, మహేందర్, ఐయ్యాలం శివ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్

గజ్వేల్, నవంబర్ 3 : అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోనాపూర్, దాతర్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టించిన నాయకుడు మన కేసీఆర్ అన్నారు. ఎన్నికల వేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పబ్బం గడుపుతున్నాయన్నారు. కేసీఆర్ పాలనతోనే ప్రజలకు శ్రీరామరక్ష అంటూ ప్రజలు నమ్ముతున్నారన్నారు. తెలంగాణతో పాటు గజ్వేల్‌లో మరోసారి గులాబీ జెండా ఎగరనుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణలో అభివృద్ధి ఫలాలను అందించి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు ప్రతి గడపకూ అం దుతున్నాయన్నారు. గజ్వేల్ ఇంతగా అభివృద్ధి చెందిందంటే కేసీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, రైతుబంధు సమితి సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీ ఆంజనేయులు నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్ : దాతర్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు

## సెల్ఫ్ గోల్ కొట్టుకుంటున్న కాంగ్రెస్



రిమ్మనగూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ అమరావతి, నాయకులు

గజ్వేల్, నవంబర్ 3 : కాంగ్రెస్ తనకు తానే సెల్ఫ్ గోల్ కొట్టుకుంటూ వచ్చే ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకోబోతుందని ఎంపీపీ దాసరి అమరావతిశ్యామ్ మనోహర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రిమ్మనగూడ, దాతర్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం ఏ మాత్రం పనిచేయని పార్టీలు.. నేడు కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ హయాంలో రాత్రి సమయంలో ఇచ్చే కరెంట్‌తో ఎంతో మంది రైతులు ప్రమాదాలతో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతుబంధు, రైతు బీమా, సాగునీరు అందించి అన్నదాతలను ఆదుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో రైతులతోపాటు అన్నివర్గాలకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణను సాధించిన మహాత్ముడు కేసీఆర్.. రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపబోతున్న శుభ సమయానికి మీరే సాక్షం అవుతారని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మద్దూరు, నవంబర్ 3 : మద్దూరు మండలం లద్నూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భోగి వెంకటమల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు పల్లా కృష్ణకిశోర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన చల్లా చంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి మల్లారెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించినవారిలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోశ్‌కుమార్, వైస్ ఎంపీపీ సుమలతామల్లేశం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చొప్పరి వరలక్ష్మీసాగర్, వంగ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహులు, మాజీ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పురుషోత్తం, నంద శ్రీనివాస్, నాయకులు పుట్ట వెంకట్రమణారెడ్డి, ఇమ్మడి సంజీవరెడ్డి, కర్ర అరుణ, జంగిటి కమలాకర్, కాసర్ల కనకరాజు, భోగి కుమారస్వామి, పాకాల కిరణ్‌కుమార్, డాకూరి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



లద్నూర్‌లో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణకిశోర్‌రెడ్డి